ప్రెస్ రిలీజ్ తేది.15-10-2020

రైతులకు వెన్నుదన్నుగా **20** వేల కోట్ల రూపాయల వెచ్చించి గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి వారి బ్యాంక్ ఖాతాలో డబ్బు జమ చేయడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహనిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి తెలిపారు.

గురువారం నాడు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి శోభా దఫేదార్‌రాజు అధ్యక్షతన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక ఇఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగింది. సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ.శరత్, జుక్కల్ శాసనసభ్యులు హన్మంత్ షిండే, ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజుల సురేందర్, జిల్లా అదనపు కలెక్టరు పి.యాదిరెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు వెంకటేశ్ ధోత్రే, జిల్లా పరిషత్ సిఇఓ చందర్‌నాయక్, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ సభ్యులు, మండల ప్రాదేశిక సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అభ్యున్నతికి, ముఖ్యంగా రైతాంగం ఆర్థిక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, అందులో భాగంగా రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతున్నదని, ఈవానాకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా **20** వేల కోట్ల రూపాయలతో గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని మూడు రోజుల్లో కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతుల బ్యాంక్ ఖాతాలో వెంటనే డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈవానాకాలం ధాన్యానికి క్వింటాళుకు **53** రూపాయలు పెంచి, క్వింటాళుకు గ్రేడ్ ఎ రకానికి **1888/-**, గ్రేడ్ బి రకానికి **1868/-** ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. మండల స్థాయిలో మానిటరింగ్ టీముల ఏర్పాటుతో అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని గ్రామాలలో రైతులను చైతన్యపరచి కొనుగోలు కేంద్రాలలో వారి ధాన్యం కొనుగోలు, డబ్బులు చెల్లించడం పనులను త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టరుకు సూచించారు. వర్షాల కారణంగా తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే జిల్లాలో సోయా, పత్తి, మినుములకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతుకు వంద శాతం న్యాయం చేస్తామని తెలిపారు. జిల్లాలో **104** రైతు వేదికలను వంద శాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లా ముందంజలో వున్నందున జిల్లా కలెక్టరును, ప్రజాప్రతినిధులను, పంచాయితీరాజ్ శాఖను అభినందించారు. రైతు వేదికల వద్ద విద్యుత్ లైన్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో **2400** చెరువులకు వంద చెరువులు తప్ప అన్ని చెరువులు నిండాయని, కౌలాస్, పోచారం, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండాయని తెలిపారు. జిల్లాలో 36 చెరువులు వర్షాలకు దెబ్బతిన్నందున తాత్కాలిక మరుమ్మత్తులు పూరి చేయడం జరిగిందని, వర్షాలు పూర్తిగా తగ్గాక వాటిని పర్మినెంట్ మరమత్తులు చేయాలని నీటిపారుదల శాఖను ఆదేశించారు. మిషన్ కాకతీయ కింద చేపట్టిన చెరువులకు సంబంధించిన మరమ్మత్తు పనులను పూరి చేయడానికి వివరాలు పంపించాలని జిల్లా కలెక్టరుకు సూచించారు. పల్లెప్రగతి పనులలో భాగంగా జిల్లాలో **526** కంపోస్ట్‌షెడ్స్, అన్ని గ్రామ పంచాయితీలలో, హాబిటేషన్‌లలో పల్లెప్రకృతి వనాలు వంద శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టరును ప్రత్యేకంగా అభినందించారు. గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ డబ్బులను పెండింగ్ వుంచకుండా వెంటనే చెల్లించాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి పద్ధతి ప్రకారం ఏమి కావాలి అనేది గౌరవ ముఖ్యమంత్రి ఒక్కరే ఆలోచించారని, మనం పోయినా తరువాత వారికి అందించేది ఒక్క చెట్టు మాత్రమే అని, అందుకే పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామం పచ్చదనం కోసం ప్రభుత్వం చాలా ఖర్చు చేస్తున్నదని, ఇప్పుడు మన పల్లెప్రగతి కార్యక్రమాలను దేశంలో ఇతర రాష్ట్రాలు అమలు చేయాలని చూస్తున్నాయని తెలిపారు.

….2 nd Page

ప్రభుత్వ విప్, కామారెడ్డి శాసనసభ్యులు గంప గోవర్దన్ మాట్లాడుతూ, అధికారులు ప్రభుత్వ సంక్షేమ ఉద్దేశ్యాలను గ్రామ స్థాయిలో అమలుపరిచి లక్ష్యాలను సాధించాలని తెలిపారు. మాచారెడ్డి మండలం సోమారంపేట మైసమ్మకుంట చెరువు పనులకు 4 కోట్లతో ఎస్టిమేషన్స్ వేయడం జరిగిందని, ఒక కోటి 25 లక్షలు మాత్రమే శాంక్షన్ జరిగిందని, మిగతా ఎస్టిమేషన్‌లను శాంక్షన్ చేసి వెంటనే పనులు ప్రారంభించాలని, తద్వారా 3 గ్రామాలు, 11 తండాలకు ఉపయోగం జరుగుతుందని మంత్రి దృష్టికి తెచ్చారు. కామారెడ్డి నియోజక వర్గంలో కొత్త మత్స్యకార సహకార సంఘాల ఏర్పాట్లు పెండింగ్‌లో వున్నాయని, వాటిని క్లియర్ చేసి కొత్త సొసైటీల ఏర్పాటు చేయాలని, బీబీపేట మండలం కోనాపూర్‌లో కొత్త సొసైటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పల్వంచమర్రి, అక్కాపూర్ రోడ్లకు సంబంధించి అటవీ భూముల్లో రోడ్ల వెడల్పుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దృషి"కి తెచ్చారు. ప్రభుత్వ విప్ సూచించిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. పల్లెప్రగతి పనులను ప్రతి గ్రామానికి తీసుకెళ్లామని, అభివృద్ధి ఫలాలను మనం చూస్తున్నామని, ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, ట్రాలీ ఏర్పాటుతో పచ్చదనం, పారిశుద్య పనులతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. జిల్లాలోని **526** గ్రామ పంచాయితీలలోనే కాకుండా అదనంగా 31 వనాల ఏర్పాటుతో మొత్తం **557** పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అంతే కాకుండా మరో 121 హ్యాబిటేషన్‌లలో కూడా ప్రకృతి వనాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 526 గ్రామాలలో కంపోస్ట్‌షెడ్స్ పూర్తి చేయడం జరిగిందని, **189** కంపోస్ట్‌షెడ్స్ వినియోగంలోనికి వచ్చి గ్రామ పంచాయితీలకు ఆదాయం సమకూర్చుతున్నట్లు తెలిపారు. **526** వైకుంఠధామాల ఏర్పాటులో 119 పూర్తి అయ్యాయని, 398 వివిధ స్థాయి నిర్మాణ పనులలో వున్నాయని తెలిపారు. జిల్లాలోని **104** క్లస్టర్‌లలో **104** రైతు వేదిక నిర్మాణాలు పూర్తి చేసి సిద్దంగా వున్నాయని తెలిపారు. రోడ్‌సైడ్ ప్లాంటేషన్ ఏర్పాటులో గ్రామాలలో 3 కిమీ మేర మొక్కలతో పచ్చదనం ఏర్పాటు చేసినట్లు, ప్రతి గ్రామంలో నర్సరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పనులలో **95** లక్షల **73** వేల పని దినాలు కల్పించి **152** కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగిందని, **21,603** మంది వంద రోజుల పని పూర్తి చేయడం జరిగిందని, సరాసరి పనిదినాలలో **61.38** రోజులు కల్పించడం జరిగిందని, ఉపాధి హామీ పనులలో అన్ని రంగాలలో రాష్ట్రంలోనే జిల్లా ముందంజలో వుందని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నిండిందని ఈరోజు సాయంత్రం నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు . కరోనాపై పోరాటంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయడం జరిగిందని, ప్రతి ఇంటిని సర్వే చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికీ రోజుకు **1500** పరీక్షలు అని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలపారు. ఆస్తుల నమోదు సర్వేలో ఇంటి యజమానులు ఇచ్చిన వివరాలను మాత్రమే అప్‌లోడు చేయడం జరుగుతున్నదని, ఇప్పటికి **90** శాతం పూర్తి చేశామని, 33 జిల్లాల్లో మన జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. పిట్లం, జుక్కల్, బిచుకుంద, మదనూర్ మండలాలకు సంబంధించి వృద్దులకు, మహిళల వైద్య సహాయం కొరకు అబులెన్స్‌ను పదిహేను రోజుల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వానాకాలం జిల్లాలో **337** ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, అవసరమైతే కేంద్రాలను పెంచడం జరుగుతుందని, అన్ని కేంద్రాలలో టార్పాలిన్‌లు, గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, ధాన్యం కొలిచే యంత్రాలు సిద్దం చేస్తున్నామని, ఒక కోటి 23 లక్షల గన్నీ బ్యాగులు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ....3 rd Page

ఏ రైతు ఏరోజు కొనుగోలు కేంద్రానికి రావాలి అనేది స్పష్టమైన ప్రణాళికతో వున్నామని, రైతులకు టోకెన్‌లు ఇస్తామని, కొనుగోలు అనంతరం రైతు ఖాతాలో డబ్బులు వెంటనే వేయడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీమతి శోభా దఫేదార్ రాజు మాట్లాడుతూ, అన్ని మండల స్థాయి సమావేశాలలో, స్టాండింగ్ కమిటీ సమావేశాలలో డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా వివరాలతో రావాలని, ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని జిల్లా అధికారులకు సూచించారు. కొత్త కలెక్టరేటు వద్ద నూతనంగా జిల్లా పరిషత్ భవనం నిర్మించేందుకు స్థలం కోరుతూ జిల్లా కలెక్టర్‌కు లేఖ అందచేశారు.

జుక్కల్ శాసనసభ్యులు హన్మంత్‌షిండే మాట్లాడుతూ, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం సాగు తగ్గిందనే విషయంపై వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో సరిచూసుకోవాలని సూచించారు. మిషన్ కాకతీయ క్రింద మిగిలిన **163** చెరువు పనులను చేపట్టాలని మంత్రి దృష్టికి తెచ్చారు. రైతులకు ప్రభుత్వం అందించే అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలను అధికారులు సత్వరమే అందించాలని తెలిపారు.

ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజుల సురేందర్ మాట్లాడుతూ, నాగిరెడ్డిపేట మండలంలో నిజాంసాగర్ క్రింద రెండు వేల ఎకరాలు బ్యాక్‌వాటర్‌తో మునిగేలా వున్నాయని, వెంటనే ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయాలని మంత్రి దృష్టికి తెచ్చారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అధికారులు సూచనలు చేయాలని, బుంగలు పడిన చెరువు మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని కోరారు.

అంతకు ముందు గౌరవ సభ్యులు లేవనెత్తిన సమస్యలపై అన్ని సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని, జిల్లా అభివృద్దిలో అందరు సహకరించాలని మంత్రి సమాధానమిచ్చారు.

వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర బ్రోచర్‌లను మంత్రి విడుదల చేశారు.

---

జిల్లా పౌర సంబంధాల అధికారి, కామారెడ్డి గారిచే జారీ చేయనైనది.